Nana Telangana Dt- 12/09/17.




# నాణ్యతా ప్రమాణాలతో మెట్రో నిర్మాణం

## నాణ్యత ప్రమాణాలతో మెట్రోరైల్ నిర్మాణం



మన తెలంగాణ/సిటీబ్యూరో: ఇంజినీర్లు, నైపుణ్యం కలిగిన కార్మికులు మెట్రో పనులను నాణ్యవంతంగా, అత్యధిక శ్రద్ధతో అత్యంత వేగంతో పూర్తి చేశారని హైదరాబాద్ మెట్రోరైలు ఎం.డి.ఎన్‌విఎస్‌రెడ్డి ప్రశంసించారు. సికింద్రాబాద్‌లోని ఒలిఫెంటా బ్రిడ్జిపై ట్రాక్, పరేడ్ గ్రౌండ్స్, బేగంపేట, అమీర్‌పేట వద్ద జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్‌విఎస్‌రెడ్డి మాట్లాడుతూ ఘజియాబాద్‌లో తయారు చేసిన బ్రిడ్జి విడి భాగాలను అత్యంత జాగ్రత్తగా ఇక్కడికి చేర్చి ఎంతో నైపుణ్యంతో ఒలిఫెంటా బ్రిడ్జి పనులను పూర్తి చేశామన్నారు. ఇదంతా కేవలం ఆరు మాసాల వ్యవధిలోనే జరిగిందని చెప్పారు. అత్యంత జనసమ్మర్థం కలిగిన సికింద్రాబాద్‌లోని ఒలిఫెంటా బ్రిడ్జిని ఏర్పాటు చేయడం ప్రపంచ రికార్డేనని అన్నారు. మెట్రో రైలు పనులు అన్నీ కూడా షెడ్యూల్ మేరకు జరుగుతున్నాయని, గడువులోగా పూర్తవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.